ఆసరాతో మహిళలకు భరోసా

- ఘనంగా వైఎస్సార్ ఆసరా సంబరాలు
- లబ్ధిదారుల ఖాతాల్లో రూ.7.65 కోట్లు జమ


మహిళా సంఘం సభ్యులకు ఆసరా చెక్కు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, సమన్వయకర్త వీరాంజనేయులు, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి


హాజరైన మహిళ సంఘాల సభ్యులు

గార్లదిన్నె: 'వైఎస్సార్ ఆసరా'తో మహిళా ఆర్థిక భరోసా కలుగుతోందని శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కల్లూరులో ఉన్న వైఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో వారితో పాటు మాజీ మంత్రి శంకర్ నారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహ, జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ ముఖ్యఅధితులుగా హాజరై మాట్లాడారు. మహిళ సంఘాల్లో ఉంటూ కూలి పనులు చేసుకుని జీవించే కుటుంబాలకు వైఎస్సార్ ఆసరా అండగా ఉంటుందన్నారు. వైఎస్సార్ ఆసరా డబ్బులు వృథా చేయకుండా స్వయం ఉపాధి పనులు, పాడి పశువుల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. గత టీడీపీ పాలనలో చంద్రబాబు డ్వాక్రా రుణాలు, బ్యాంకులో బంగారు రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. టీడీపీకి ఓటు వేస్తే సంక్షేమ పథకాలు అందవని, వైఎస్సార్‌సీపీకి ఓటు వేస్తే పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. పేదలకు, పెత్తందారుల మధ్య యుద్ధం జరుగుతోందని, మేమంతా జగనన్న సైనికులం, మీకు సేవకులమన్నారు. మహిళా సాధికారిత పెంపొందించడం, పేదవాడి ఆత్మ గౌరవం నిలబెట్టడేమ లక్ష్యంగా వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, జగనన్న తోడు, సున్న వడ్డీ పథకం, అమ్మఒడి, ఈబీసీ నేస్తం, వసతి దీవెన, విద్య దీవెన వంటి పథకాలు ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో మహిళ సంఘాల సభ్యులంతా వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి మరోసారి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. అనంతరం సీఎం చిత్ర పటానికి క్షీరాభికం చేసి, మండలంలోని 929 సంఘాల్లోని 9128 మంది మహిళా సంఘం సభ్యులకు రూ.7.65 కోట్లు మెగా చెక్కు అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరేంద్ర రెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రదీప్‌రెడ్డి, జంబు లదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కల్లూరు ఎంపీటీసీలు జయలక్ష్మి, నాగరత్నమ్మ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటలక్ష్మి, కోఆప్షన్ మెంబర్ బాబా యూనీస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఏపీఎం శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శం


ఎగువపల్లి వద్ద వలంటీర్లకు సన్మానం చేస్తున్న దృశ్యం

గార్లదిన్నె: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమనిని జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. బుధవారం ఎగువపల్లిలోని వైఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో వలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా పనిచేస్తున్నారన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి వారికి అనుకూలమైన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందించేవారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థకు శ్రీకారం చుట్టి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని చూస్తున్న చంద్రబాబును ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం బూదేడు వన్నూరప్పకు సేవా వజ్ర, కల్లూరు మధుబాబు, కమలాపురం అనూరాధ, గార్లదిన్నె రామాంజనేయులు, మర్తాడు రిజ్వానబేగంకు సేవారత్న పురస్కారాలు అందించి, సత్కరించారు. కార్యక్ర మంలో మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపీపీ వెంకటనారాయ, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్‌రెడ్డి మాజీ ఎంపీపీ ప్రదీప్‌రెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంక టలక్ష్మి, ఎంపీటీసీలు నాగరత్నమ్మ, జయలక్ష్మి, ఎంఈఓ చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం


ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి అర్బన్: వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కోరారు. బుధవారం ఆయన పోలీస్‌స్టేషన్ నుంచి గాంధీకట్ట వరకూ పర్యటించారు. ఈసందర్భంగా ప్రజలు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి ఘనస్వాగతం పలికారు. కనిపించనవారందరినీ పేరుపేరునా పలుకరిస్తూ వారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. పట్టణంలోని వ్యాపారులకు స్వేచ్ఛాయుత వాతావరణ కల్పించామన్నారు. ఎవరికైనా సమస్య తలెత్తితే ఎవరి సిఫారస్సు లేకుండా నేరుగా తన వద్దకు వస్తే సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తానన్నారు. కేతిరెడ్డి కుటుంబం తాడిపత్రి ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాబర్ట్, రాష్ట్ర కార్యదర్శులు కొనుదుల రమేష్‌రెడ్డి, పేరం స్వర్ణలత, విద్యార్థి విభాగం పట్టణాధ్యక్షుడు మనోజ్, నాయకులు అంబటి రాఘవరెడ్డి, గోసు రామేశ్వర్‌రెడ్డి, పేరం అమర్‌నాథ్‌రెడ్డి, జబ్బార్, పేరం ప్రతాప్‌రెడ్డి, ఆది, జిలాన్ తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి


కల్లూరులో డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

గార్లదిన్నె: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త వీరాంజనేయులు అన్నారు. బుధవారం కల్లూరులో తరిమెల రోడ్డులో డ్రైనేజీ నిర్మాణానికి వారు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ తరిమెల రోడ్డు నుంచి 44వ జాతీయ రహదారి బైపాస్ వరకూ ప్రభుత్వం దాదాపు రూ.60 లక్షలు నిధులు మంజూరు చేసిందన్నారు. దీంతో కల్లూరులో మూడు గ్రామ సచివాలయల పరిధిలో 700 మీటర్ల డ్రైనేజీ నిర్మాణ పనులు చేస్తారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి శూన్యమన్నారు. సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి జరగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, మాజీ ఎంపీపీ ప్రదీప్ రెడ్డి, నాయకులు కేశవయ్య, బృందావన్ రామాం జనేయులు, మాబు, రవికుమార్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం


గుంతకల్లులో మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం


గుత్తిలో తెలుగుతల్లి, దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు


బుక్కరాయసముద్రం: ఎస్ఆర్ఐటీ కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: భారతీ సాహితీ సమితి ఆధ్వర్యంలో బుధవారం గుంతకల్లు పట్టణంలోని పెన్షనర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెన్షనర్స్ అసోషియేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాతృభాష ఔన్నత్యం, విశిష్టతను అధ్యక్షుడు ఈఓ రాముడు, ప్రచార కార్యదర్శి గంగరాజు వివరించారు.

గుత్తి రూరల్: పర భాషా వ్యామోహంలో పడి విద్యార్థులు మాతృభాషను విస్మరించొద్దని హెచ్ఎం మహాలక్ష్మి సూచించారు. బుధవారం మండలంలోని బేతాపల్లి ఉన్నత పాఠశాలలో మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుతల్లి, దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయిని సులోచన వాటర్ ట్యాంక్, విద్యార్థులకు ఉపాధ్యాయిని సాధన బహుమతులు, స్వీట్లు, వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కీర్తి ప్రకాష్ పాఠశాలకు మోటారును వారి సొంత ఖర్చులతో అందించారు.

బుక్కరాయసముద్రం: విద్యార్థులు ఎంతటి ఉన్నత చదువులు చదివినా మాతృభాషను ఎన్నటికీ మరువరాదని ఎస్ఆర్ఐటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాలక్రిష్ణ తెలిపారు. మంగళవారం మండలంలోని రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌డీఎల్ఐ క్లబ్, ఎస్సీ, ఎస్టీసెల్, హెచ్అండ్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాలలో బీటెక్ విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులును అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, డీన్ డాక్టర్ శ్రీచైతన్య కిషోర్, టీపీఓ రంజిత్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సేవలందిస్తున్నాం

యాడికి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యుత్ శాఖలో నూతన ఆవిష్కరణలు తీసుకువచ్చి రోజూ రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నగరూరులో ఇటీవల నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గంలో నాణ్యమైన విద్యుత్ సేవలు అందుతున్నాయన్నారు. విద్యుత్ సరఫరా, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో ఎటువంటి అవాంతరాలు ఏర్పడకుండా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఫరూక్, హరీష్, జిలాన్, సుబ్బరాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు వలంటీర్లకు వందనం

గుంతకల్లుటౌన్: వలంటీర్లకు వందనం కార్యక్రమం గురువారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి గుంతకల్లు పట్టణ, మండలంలో పనిచేస్తున్న వార్డు, గ్రామ వలంటీర్లు హాజరు కావాలన్నారు. ఎమ్మెల్యే వైవీఆర్ హాజరై వలంటీర్లకు సత్కరిస్తారని, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని వారు కోరారు.

నేడు ఆసరా సంబరాలు

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి దగ్గర ఉన్న సచివాలయంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు వైఎస్సార్ ఆసరా సంబరాలు, వలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం మద్దిలేటి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమన్వయకర్త వీరాంజనేయులు, ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరవుతారన్నారు. అలాగే 4.30 గంటలకు సెంట్రల్ యూనివర్శిటీ దగ్గర నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరు కావాలన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రతి కూలీకి 'ఉపాధి' చూపండి

యల్లనూరు: ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీఓ వీరరాజు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బంది సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఏపీఓ షబ్బీర్‌బాషా, టీఏలు ప్రతాప్, అదిల్, శ్రీనివాసులు, జయరాం, శంకర్, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు చెల్లించండి

పామిడి: పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్నులను చెల్లించి పంచాయతీ అభ్యున్నతికి పాటుపడాలని ఈఓ పి.చంద్రశేఖర్ బుధవారం తెలిపారు. 2021, 2022, 2023కు సంబంధించి పెండింగ్ ఉన్న ఇంటిపన్నులను కార్యాలయంలో చెల్లించాలన్నారు. అలాగే పట్టణ శివారు కాలనీల్లో చెత్తసేకరణకు ఏర్పాటు చేసిన వాహనాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

భార్యపై భర్త దాడి

పుట్లూరు: మండలంలోని తక్కళ్లపల్లిలో భర్త బాల ఓబులేష తనపై దాడి చేశాడని ఈశ్వరమ్మ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాగిన మత్తులో తనపై కట్టెతో దాడి చేసినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు.

జూదరుల అరెస్టు

యాడికి: మండలంలోని కమలపాడు గ్రామంలో పేకాట స్థావరంపై దాడి చేసి ఎనిమది మందిని అరెస్టు చేశామని సీఐ నాగార్జున రెడ్డి బుధవారం తెలిపారు. వారి నుంచి రూ.8,800 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు దాడి చేశామన్నారు.

ఈవీఎంలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్

యల్లనూరు: మండల కేంద్రంలో బుధవారం తహసీల్దారు జయప్రసాద్ ఈవీఎంల పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్ఐ హరిప్రసాద్, వీర్వోలు వినోద్, మహిత, విఆర్ఏలు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ఏజెన్సీలో చోరీ

గుంతకల్లుటౌన్: పట్టణంలోని మెయిన్‌రోడ్డు వైఎస్సార్ సర్కిల్‌లో ఉన్న షఫీ మెడికల్ ఏజెన్సీలో చోరీ జరిగింది. ఈ ఘటన బుధవారం ఉదయం వెలుగుచూసింది. గుర్తు తెలియని దుండగులు మెడికల్ ఏజెన్సీ దుకాణానికి వేసిన తాళం పగులగొట్టి షట్టర్‌ను తెరిచి క్యాష్‌బాక్స్‌లో ఉన్న రూ.50 వేల నగదుతో పాటు ఫ్రిడ్జ్‌లో ఉంచిన ఇంజెక్షన్లు, మందులను అపహరించినట్లు ఏజెన్సీ నిర్వాహకుడు ఆబీద్ పోలీసులకు వివరించాడు. ఘటనా స్థలాన్ని వన్‌టౌన్ పోలీసులు పరిశీలించారు. బాధితుడి నుంచి ఫిర్యాదు అందలేదని సీఐ రామసుబ్బయ్య తెలిపారు.

26న శివపార్వతుల కల్యాణోత్సవం

పామిడి: పట్టణంలోని భోగేశ్వరాలయంలో ఆలయ కమిటీ సభ్యులు, శివమాలధారులు, భక్తుల ఆధ్వర్యంలో ఈనెల 26 ఉదయం 11 గంటలకు శివపార్వతుల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రెసిడెంట్ ఎన్. మురళీధర్ గుప్తా బుధవారం తెలిపారు. కల్యాణోత్సవం ముందురోజు ఆదివారం గణపతి దుర్గా సహిత రుద్రస్వాహాకార హోమం, ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. కల్యాణోత్సవం అనంతరం అన్నదానం ఉంటుందన్నారు.

ఉపాధి కల్పనకు ఉచిత శిక్షణ

తాడిపత్రి అర్బన్: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో ఏకో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కల్పన కోసం ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ సెక్రటరీ కె.ఉస్మాన్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్ నర్సింగ్ కోర్సు, టైలరింగ్ కోర్సులకు ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ అనంతరం ప్రభుత్వ సర్టిఫికెట్ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్ నర్సింగ్ కోర్సుకు 10వ తరగతి ఉత్తీర్ణత అంత కంటే ఎక్కువ చదివిన అమ్మాయిలు అర్హులన్నారు. టైలరింగ్ కోర్సుకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. మరిన్ని వివరాల కోసం 8328132288, 9440107686 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

మద్యం విక్రేత అరెస్ట్

గార్లదిన్నె: మండలంలోని మర్తాడులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న అనిల్‌కుమార్‌రెడ్డిని అరెస్ట్ చేశామని ఎస్ఐ మహమ్మద్ గౌస్ బుధవారం తెలిపారు. అతడి వద్ద నుంచి 11 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

అంబులెన్స్ రాకపోకలకు సుగమం

పామిడి: పట్టణంలోని కమ్యూనిటీ ఆసుపత్రిలోకి అంబులెన్సు వెళ్లేందుకు అడ్డుగా ఉన్న ఆక్రమణలను బుధవారం అధికారులు తొలగించారు. పంచాయతీ ఈఓ పి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సీఐ ఎం.రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో సిబ్బంది పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం పరిసర ప్రాంతాల్లోని ఆక్రమణలన్నీ తొలగించారు. ఆస్పత్రిలోకి అంబులెన్సు వెళ్లేందుకు రాకపోకలు సుగమం అవ్వడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన


వృద్ధురాలికి సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

యాడికి: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్ పాలన కొనసాగుతోందని, అభివృద్ధి కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. మండలంలోని రాయలచెరువు ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న కాలనీ నుంచి స్టేట్ బ్యాంక్ వరకు బుధవారం ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకుడు భోగాతి బ్రహ్మానందరెడ్డి, తూట్రాళ్లపల్లె, లక్ష్మంపల్లె సర్పంచులు సంజీవరాయుడు, పద్మనాభరెడ్డి, నాయకులు నాగేష్, రషీద్, జిలాన్, శివయ్య, రవికాంత్‌చౌదరి, హనుమంత రెడ్డి, రంగా, మహేంద్ర, అంజి, ఉపేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదల సంక్షేమం


పెద్దపప్పూరు మండలం ముచ్చుకోటలో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి

తాడిపత్రి అర్బన్/పెద్దపప్పూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే పేదల సంక్షేమమని వైఎస్సార్‌సీపీ నాయకుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. బుధవారం ఆయన పట్టణంలోని 5వ వార్డులో పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి మళ్లీ వైఎస్సార్సీపిని గెలిపించుకుందామని సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. అలాగే పెద్దపప్పూరు మండలంలోని ముచ్చుకోటలో ఆయన విస్తృత ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూరెడ్డి, మండల కన్వీనర్ అమర్‌నాథరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, నాయకులు నామనాంకపల్లి రఘునాథ రెడ్డి, చిక్కేపల్లి శ్రీనివాస రెడ్డి, జనార్దన్ రెడ్డి, బాలక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తలనీలాల టెండర్ మళ్లీ వాయిదా

గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో భక్తులు స్వామివారికి సమర్పించిన తలనీలాలను పోగు చేసుకునే టెండర్ వేలం పాటదారులు లేక రెండోసారి వాయిదా పడింది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకూ ఆలయంలో వివిధ రకాల పనులకు బుధవారం ఆలయంలో బహిరంగ వేలంతోపాటు, షీల్డు, ఈ-టెండర్లు నిర్వహించారు. భక్తులు స్వామికి సమర్పించిన తలనీలాల టెండర్‌తోపాటు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సప్లై క్లాతింగ్ మెటీరియల్ సప్లై స్వామివారి ఆలంకరణకు అవసరమైన తోమాలలు, గుండుమాలలతోపాటు, స్టేషనరీ వస్తువుల సరఫరా, ప్లంబింగ్, ఎలెక్ట్రికల్ మెటీరియల్ సరఫరా, అన్నదానానికి కూరగాయల సరఫరా, శానిటేషన్ మెటీరియల్ సరఫరా తదితర వాటికి ఈఓ భద్రాజీ, అణువంశిక ధర్మకర్త సుగుణమ్మ, సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం బహిరంగ వేలం పాటతోపాటు, షీల్డు, ఈటెండర్‌లను నిర్వహించారు. కాగా బహిరంగ వేలంపాటతోపాటు, షీల్డు, ఈ-టెండర్లు కూడా దాఖలు కాకపోవడంతో ఆలయానికి అత్యధిక ఆదాయాన్ని సమకూర్చే తలనీలాల టెండర్ వాయిదా పడింది. కూరగాయల టెండర్‌ను కసాపురం గ్రామానికి చెందిన శ్రీలక్ష్మి దక్కించుకోగా మిగిలిన టెండర్లు కూడా వాయిదా పడినట్లు ఈఓ తెలిపారు.

24న నాటక ప్రదర్శన

పెద్దపప్పూరు: మాఘమాసం మూడో ఆదివారం తిరుణాల సందర్భంగా ఈనెల 24న శనివారం రాత్రి 9 గంటలకు అశ్వత్థ నారాయణ స్వామి క్షేత్రంలో ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, ఈఓ సుబ్రమణ్యం తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

క్లుప్తంగా

తాగునీటి సమస్య రానీయొద్దు


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ వన్నూర్‌బీ

గుత్తి: తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం వాటర్ వర్క్స్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తాగునీటి సమస్య ఉత్పన్నమైతే వెంటనే తమకు తెలియజేయాలన్నారు. ఈ మూడు నెలలు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. నీరు వృథా కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఈఈ రఘు, ఏఈలు సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయాలి


మాట్లాడుతున్న ఎంపీడీఓ సావిత్రి

యాడికి: మండలంలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు త్వరితగతిన పంపిణీ చేయాలని ఎంపీడీఓ సావిత్రి ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ భవనంలో వైద్యాధికారి పరమేశ్వర, యాడికి నంబర్-2 వలంటీర్లు, మండలంలోని 16 సచివాలయాల ఏఎన్ఎంలతో మండల ప్రత్యేక అధికారి రామాంజనేయులు, ఎంపీడీఓ సమావేశమయ్యారు. ఎంపీడీఓ మాట్లాడుతూ నంబర్-2 సచివాలయానికి మంజూరైన 1,015 వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు అర్హులందరికీ వెంటనే పంపిణీ చేయాలని సూచించారు. అలాగే ఆయుష్మాన్ భారత్ కార్డులను కూడా పంపిణీ చేయాలన్నారు. మండలంలోని జగనన్న కాలనీల్లో ఇంటి స్థలాల లరిజిస్ట్రేషన్ ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ రమేష్, గ్రామ కార్యదర్శి, ఏఎన్ఎలు, వలం టీర్లు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం


ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం చేస్తున్న దృశ్యం

గార్లదిన్నె: స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఉత్తమ అవార్డు గ్రహీతలకు మంగళవారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓలు చంద్రనాయక్, వెంకటరమణ మాట్లాడుతూ మండలంలోని యర్రగుంట్ల కాంప్లెక్స్ పరిధిలో సీఆర్పీగా విధులు నిర్వహిస్తున్న వెంకటరాముడు, కల్లూరు జిల్లా పరిషత్ పాఠశాలలో పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్‌గా పని చేస్తున్న చంద్ర శేఖర్, ఎమ్మార్సీలో మెసెంజర్‌గా పని చేస్తున్న సోము జనవరి 26 గణతంత్ర వేడుకల్లో డీఈఓ నాగరాజు చేతుల మీదుగా ఉత్తమ అవార్డుతో పాటు ప్రశంసా పత్రం అందుకోవడం అభినందనీయమన్నారు.

శాంతియుతంగా జీవించాలి


మేడిమాకులపల్లిలో మాట్లాడుతున్న ట్రైనీ డీఎస్పీ హేమంత్‌కుమార్

పెద్దవడుగూరు: ఫ్యాక్షన్ గ్రామాల్లోని ప్రజలు శాంతియుతంగా జీవించాలని ట్రైనీ డీఎస్పీ హేమంత్‌కుమార్, యాడికి సర్కిల్ సీఐ రోషన్, ఎస్ఐ శ్రీనివాసులు సూచించారు. బుధవారం మండలంలోని మేడిమాకులపల్లి, తెలికి గ్రామాల్లో వారు పర్యటించారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎవరైనా పాత కక్షలు మనస్సులో పెట్టుకుని ఘర్షణలకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు. సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. పాత కేసుల్లోని నేరస్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట



పుట్లూరు: మండలంలోని చెర్లోపల్లిలో బుధవారం సీతారాముల విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. ఆలయంలో పూజలు చేపట్టి సీతారాముల విగ్రహ ప్రతిష్ట, శిఖర కలశ ప్రతిష్ట చేపట్టారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు.